



# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )





Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 313 | బుధవారం 10 డిసెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## నీలాంటి కుక్కలను మస్తు మందిని చూసాను

### కవితకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఘాటు కౌంటర్



తెలంగాణ పాలిటిక్స్ లో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యవహారం చర్చనీయాశంగా మారింది. కన్న తండ్రిని, అయిన వారిని విభేదించి నాదారి నేను వెతుక్కుంటున్నాను అంటూ జనం బాట పట్టిన కవిత రాజకీయ ప్రయాణం సస్పెన్స్ గానే ముందుకు సాగుతోంది. హరీశ్ రావు, సంతోశ్ రావులపై ఆరోపణలతో ఎటాక్ మొదలు పెట్టిన కవిత ఇప్పుడు ఒక్కో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను టార్గెట్ చేయడం స్టేట్ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ అవుతోంది. కవిత కామెంట్స్ బీఆర్ఎస్?ను, కేసీఆర్ ను ఇరుకున పెట్టేలా ఉండటంతో ఇక గులాబీ నేతలు కవితపై విమర్శల డోస్ పెంచుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మాజీ మంత్రి మల్లారెడ్డితో పాటు జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి కవిత చేసిన రచ్చగా మారాయి. కవిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వైపు నుంచి అంతే స్ట్రాంగ్ కౌంటర్లు రావడంతో ఇప్పుడు కవిత వర్సెస్ బీఆర్ఎస్ మధ్య రాజకీయం రంజుగా మారింది.

నీ లాంటి కుక్కలను మస్తు మందిని చూసాను: ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిలో జాగృతి జనం బాట కార్యక్రమం నిర్వహించిన కవిత ఈ సందర్భంగా ఈ ప్రాంతంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేశారు. ఈ క్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై కవిత చేసిన కామెంట్స్ కలకలం రేపాయి. ఆయన భూ కబ్జాలపై పెట్టిన దృష్టి ప్రజలపై పట్టి ఉంటే బాగుండేదని అన్నారు.

## ఓడినా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రావడం లేదు..

### హరీశ్‌రావుకు ఆది శ్రీనివాస్ స్ట్రాంగ్ కౌంటర్



మీ పాలన వద్దంటూ గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు చీకొట్టినా ఆ పార్టీ నేతలకు మాత్రం బుద్ధి రావడం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారంటూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు మంగళవారం ఆది శ్రీనివాస్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత పదేళ్లు కల్వకుంట్ల కుటుంబం ప్రైవేట్ లిమిటెడ్‌గా తయారై తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తూ దోచుకుందని అన్నారు. ఎన్నికల్లో చిత్తుగా ఓడినా.. ప్రజా ప్రభుత్వాన్ని హరీశ్‌రావు ఆడిపోసుకుంటున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా భవన్‌లోకి ఏ ఒక్క ప్రజాప్రతినిధిని రానీయని సంస్కృతిని తెచ్చింది బీఆర్ఎస్ పాలకులే కదా అని ప్రశ్నించారు. అనంతరం సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటల్లోనే ప్రగతిభవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌గా మార్చామని ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు.

## లోక్‌సభలో బిగ్ ఫైట్.. ఆర్ఎస్ఎస్ టార్గెట్ గా రాహుల్ సంచలన వ్యాఖ్యలు



ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని సమానత్వ భారతం కోసం తపించిన జాతిపితను హత్య చేశారని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని వ్యవస్థలన్నింటిపైనా ఆర్ఎస్ఎస్ ఆధిపత్యం చూపుతోందని, ఆర్ఎస్ఎస్ కు నచ్చని నిజాలన్నింటిని ప్రజలకు దూరం చేస్తున్నారన్నారు. నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. దేశంలోని వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేశారని దేశంలోని వైవిధ్యాన్ని ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. లోక్‌సభలో ఎస్ఐఆర్ పై మాట్లాడిన రాహుల్ గాంధీ.. ఎన్నికల వ్యవస్థను, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం పూర్తిగా తన గుప్పిట పెట్టుకుందని ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం ఈసీని వాడుకుంటోందన్నారు.

ఓట్ల చోరీకి సంబంధించి మా వద్ద ఆధారాలు ఉన్నాయని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసేందుకు ఈసీని బీజేపీ వాడుకుంటోందన్నారు. పథకం ప్రకారమే ఈసీ ఎంపిక ప్యానల్ నుంచి సీజేఐని తొలగించారని ఆరోపించారు.హర్యానాలో ఓటు చోరీ జరిగిందని ఇక్కడి ఓటర్ల జాబితాలో బ్రెజిల్ మహిళ పేరుతో 23 ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. యూపీలో లక్షల సంఖ్యలో ఉన్న డూప్లికేట్ ఓట్ల గురించి ఈసీ మాట్లాడం లేదన్నారు. ఈసీ ఇప్పటి వరకూ నా ప్రశ్నలకు సమాధానం చెప్పలేదన్నారు. ఏకంగా దేశ ఎన్నికల కమిషన్ ను కూడా వీళ్లు కబ్జా చేశారని ఎన్నికల వ్యవస్థను కలుషితం చేసి తీవ్ర నష్టం చేశారన్నారు. దేశంలోని వర్సిటీలను ఇప్పటికే కబ్జా చేశారు. వర్సిటీలలో వీసీలంతా ఆర్ఎస్ఎస్ వాదులేనన్నారు.

## భారత్ బియ్యంపై ట్రంప్ కన్ను..

### అదనపు సుంకాలు విధించే చాన్స్!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చబోతున్నారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించేందుకు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. సోమవారం వైట్‌హౌస్‌లో అమెరికన్ రైస్ రైతులతో జరిగిన సమావేశంలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 12 బిలియన్ డాలర్ల ఫామర్ ఎయిడ్ ప్యాకేజీ ప్రకటన సందర్భంగా రైతులు ఫిర్యాదు చేశారు. భారత్, థాయ్‌లాండ్, చైనా వంటి దేశాలు భారీ సబ్సిడీలతో బియ్యాన్ని చాలా తక్కువ ధరలకు అమెరికా మార్కెట్‌లో డంప్ చేస్తున్నాయి. మా రైతులు పోటీ పడలేకపోతున్నారని విజ్ఞప్తి చేశారు.

## “తెలంగాణలో పెట్టుబడుల సునామీ!”

- ☑రెండో రోజు 1.04 లక్షల కోట్ల దుమ్ము
- ☑గోద్రెజ్ భారీ విస్తరణ ప్లాన్
- ☑ఫర్టిస్ ఇండియా 2,000 కోట్లు ఇన్వెస్ట్
- ☑ఫుడ్–బేవరేజెస్ రంగంలో భారీ ఒప్పందాలు
- ☑టెక్–ఎలక్ట్రానిక్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ పెరుగుదల
- ☑డేటా సెంటర్ల మెగా ఎంట్రీ
- ☑ఫార్మా రంగం నుంచి భారీ బూస్ట్

తెలంగాణ ప్రభుత్వంతో మంగళవారం గోద్రెజ్ జెర్సీ భారీ ఒప్పందం కుదుర్చుకుంది. గ్లోబల్ సమ్మిట్ లో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గోద్రెజ్ జర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ పిరోజ్‌షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మిల్క్, ఎఫ్ఎమ్‌సీజీ, రియల్ ఎస్టేట్, ఆయిల్ పామ్ విభాగాల్లో పెట్టుబడులకు గోద్రెజ్ ఆసక్తి చూపింది. రాష్ట్రంలో తమ డెయిరీ వ్యాపారాన్ని (రోజుకు 5 లక్షల లీటర్ల సామర్థ్యం) 150 కోట్ల పెట్టుబడితో విస్తరించే ప్రతిపాదనపై అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

మిగతాది 2 లో




## అనంతపురం జిల్లాలో యువకుడి దారుణ హత్య



అనంతపురం జిల్లాలో స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ ఒక యువకుడి దారుణ హత్యకు దారి తీసింది. బుక్కరాయసముద్రం మండలం వీరభద్ర కాలనీలో ఈ ఘోరం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సాయి అనే యువకుడు బుకరాయన సముద్రం మండలం వీరభద్ర కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో కాలనీలోని స్నేహితులతో సాయికి ఘర్షణ తలెత్తింది.

## సోనియాగాంధీ స్వరాష్ట్ర కలను సాకారం చేశారు

### సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో రెండో రోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోని కలెక్టరేట్లలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రాహాలను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. ఆయన వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తో పాటు వాకిటి శ్రీహరి, సీఎస్ రామకృష్ణారావు ఉన్నారు.

### బర్త్ డే వేళ సోనియాగాంధీకి షాక్..

నోటీసులు ఇచ్చిన రౌస్ అవెన్యూ సెషన్స్ కోరు



### కొత్త డీసీసీలకు డెడ్ లైన్‌పై మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు




### నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు..

ఇండిగో సంక్షోభం వేళ మోడీ సంచలన వ్యాఖ్యలు



### నిమ్మ మార్కెట్ లో రైతు దిగాలు



### తండ్రిని కంప చెట్లలో నెట్టేసిన కొడుకు



### ఏపీపీ పరీక్షను తక్షణమే వాయిదా వేయాలి..

మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్



### జమ్మూ కశ్మీర్ యువతలో దేశభక్తి..

టెరిటోరియల్ ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు పోటెత్తిన 30 మంది



# బర్త్ డే వేళ సోనియాగాంధీకి షాక్..
## నోటీసులు ఇచ్చిన రౌస్ అవెన్యూ సెషన్స్ కోర్టు

జన్మదిన వేడకుల వేళ కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు షాకిచ్చింది. 1980%-%81లో న్యూ ఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో సోనియాగాంధీ పేరు చేర్చిన వ్యవహారంపై దాఖలైన ఫిర్యాదును మ్యాజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌పై ఈ నోటీసులు వెలువడ్డాయి.

సోనియాగాంధీ 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం పొందినప్పటికీ, అంతకు ముందే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేర్చారని, ఇది రిప్రజెంటేషన్ ఆఫ్ ది పీపుల్ యాక్ట్, భారతీయ శిక్షా స్మృతి నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని ఢిల్లీ న్యాయవాది వికాస్ త్రిపాఠి ఆరోపించారు. సెప్టెంబర్ 2025లో మెట్రోపాలిటన్ మ్యాజిస్ట్రేట్ కోర్టు ఈ ఫిర్యాదుపై విచారణ చేపట్టి సరైన ఆధారాలు లేవని, చట్టపరంగా కనిపెట్టడం అసాధ్యమని కేసును తోసిపుచ్చింది. అయితే, కోర్టు వ్యాఖ్యలను సవాలు చేస్తూ వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను ఇవాళ రౌస్ అవెన్స్ కోర్టు సెషన్స్ జడ్జి విశాల్ గోగ్నే విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసుల నుంచి స్పందన కోరుతూ.. మ్యాజిస్ట్రేట్ కోర్టు రికార్డులు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పౌరసత్వం రాకముందే ఓటరు జాబితాలో పేరు ఉండటంపై వివరణ ఇవ్వాలని ప్రతివాదిగా ఉన్న కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి కూడా నోటీసులు జారీ చేశారు. కేసులో తదుపరి విచారణను 2026, జనవరి 6కు వాయిదా వేశారు.

# కొత్త డీసీసీలకు డెడ్ లైన్‌పై మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

బాధ్యతలు స్వీకరించిన వెంటనే డీసీసీలు జిల్లా సీనియర్ నేతలు, ముఖ్య నాయకులను కలుపుకుని సమన్వయంతో పని చేయాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హితవు పలికారు. కొత్త డీసీసీ అధ్యక్షులు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్ణయించిన ఆరు నెలల పనితీరు డెడ్‌లైన్ మరువకూడదని, ఆ గడువులోపు స్పష్టమైన పురోగతిని చూపించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, సమన్వయంతో పని చేస్తేనే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలు ఖాయం అవుతాయని స్పష్టం చేశారు. ఇవాళ హైదరాబాద్‌లో డీసీసీ అధ్యక్షులు, ఫ్రంటల్ మరియు అనుబంధ సంఘాల చైర్మన్‌లతో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు మహేష్ గౌడ్ స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

ఢిల్లీ ధర్నా విజయవంతం చేయండి:

రాష్ట్రంలో జరుగుతున్న 'ఓట్ చోర్' సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, 14వ తేదీన ఢిల్లీలో జరగనున్న 'ఓట్ చోర్ మహా ధర్నా' విజయవంతం అయ్యేలా అన్ని రంగాల నేతలు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ బలపర్చే అభ్యర్థుల గెలుపునకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# నిబంధనలు ప్రజలను వేధించడానికి కాదు..
## ఇండిగో సంక్షోభం వేళ మోడీ సంచలన వ్యాఖ్యలు

ఇండిగో సంక్షోభం కొనసాగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ ఈ అంశంపై స్పందించారు. నిబంధనలు వ్యవస్థను మెరుగుపరచడానికే తప్ప ప్రజలను వేధించడానికి కాదని అన్నారు. మంగళవారం పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాని వ్యాఖ్యల వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో పంచుకున్నారు. ప్రజలను వేధించేందుకు నిబంధనలు వాడకూడదని మోడీ చెప్పారన్నారు. ఎన్డీయే కూటమిలోని ప్రధాన పార్టీల ఎంపీలు పాల్గొన్న ఈ సమావేశంలో ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాధించిన అపూర్వ విజయం?పై ప్రధాని మోడీకి ఎన్డీయే నేతలు ఘన సన్మానం చేశారు.


రాష్ట్రాల ఎన్నికలపై ఫోకస్: ఇదిలా ఉండగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయాన్ని బలోపేతంతో పాటు ఫ్లోర్ స్ట్రాటజీని క్రమబద్ధీకరించే ప్రయత్నాల్లో భాగంగా డిసెంబర్ 11న ప్రధాని మోడీ అన్ని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎంపీలకు ప్రత్యేక విందును నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కూటమి సమిష్టి రాజకీయ రోడ్ మ్యాప్ ను బలోపేతం చేయడం, త్వరలో జరగనున్న పశ్చిమబెంగాల్, తమిళనాడు, అస్సాం అసెంబ్లీ ఎన్నికలపై సన్నాహక వ్యూహాలు ఈ భేటీలు చర్చించే అవకాశం ఉంది.

# సోనియాగాంధీ స్వరాష్ట్ర కలను సాకారం చేశారు
## సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రతి విగ్రహానికి రూ.17.50 లక్షల వ్యయం చొప్పున రూ.5.80 కోట్ల నిధులను తెలంగాణ సర్కార్ మంజూరు చేసింది.

అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై డిసెంబర్ 9న సోనియాగాంధీ నాయకత్వంలోని నాటి యూపీఏ ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసిన రోజు ఇదేనని అన్నారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ.. అప్పటి ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కాంక్షలను సాకారం చేశారని అన్నారు. అందుకే ఇవాళ తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా నిర్ణయించామని, నేడే సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నాయని, తెలంగాణ అభివృద్ధి వైపు పురోగమిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# భారత్ బియ్యంపై ట్రంప్ కన్ను..
## అదనపు సుంకాలు విధించే చాన్స్!



అందుకు స్పందించిన ట్రంప్, భారత్ రైస్‌ను ఇలా డంప్ చేయడానికి ఎందుకు అనుమతిస్తున్నామని అధికారులను ప్రశ్నించారు. వాళ్లు మన మార్కెట్‌లోకి వస్తే, మనం కూడా వాళ్ల మార్కెట్‌లోకి వెళ్దామని అన్నారు. అది సాధ్యం కాకపోతే భారత్ బియ్యంపై అదనపు సుంకాలు విధిస్తామని, ఇకపై ఇలాంటి డంపింగ్‌ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

కాగా, అమెరికాలో భారత బాస్మతి బియ్యానికి గిరాకీ ఎక్కువగా ఉంది. 2024-25లో భారత్ నుంచి అమెరికాకు సుమారు 4.5 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి అయింది. ప్రస్తుతం బాస్మతిపై సున్నా నుంచి 2.4 శాతం వరకు మాత్రమే అమెరికా సుంకం విధిస్తోంది. కానీ నాన్-బాస్మతి రకాలపై ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే భారత్ ధరలు చాలా తక్కువగా ఉండటంతో అమెరికన్ రైతులు నష్టపోతున్నారని ప్రధాన ఆరోపణ. అయితే, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్-అమెరికా చర్చలు సిద్ధమవుతుండగా ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం ఆసక్తికరంగా మారింది.

# నిమ్మ మార్కెట్ లో రైతు దిగాలు

నెల్లూరు జిల్లాలోని గూడూరు, పొదలకూరు నిమ్మ మార్కెట్ లో రైతులు దిగాలు పడుతున్నారు. పంట ఉత్పత్తికి దిగుబడి రాక ఆవేదన చెందుతున్నారు. వేలం కేజీ నిమ్మకాలు కేవలం 10 రూపాయలు మాత్రమే పలుకుతున్నాయని వాపోతున్నారు. రెండు నెలల కిందట 30 రూపాయలకు కేజీ పలికిన కేజీ నిమ్మకాల ధరలు అకస్మాత్తుగా పడిపోవడంతో దిక్కు తోచని పరిస్థితికి చేరుకుంటున్నారు. మార్కెట్ లో నిమ్మకాయల పడిపోవడం పట్ల ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అయితే మరో పక్క పొదలకూరులోని హెూల్ సేల్ దుకాణాలు కిలో 30 రూపాయలు, గూడూరులోని హెూల్ దుకాణాలు 40 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతున్నట్లు రైతులు చెబుతున్నారు. తమ వద్ద మాత్రం 10 రూపాయలకు కిలో కొనుగోలు చేస్తూ నష్టపరుస్తున్నారని ఆరోపిస్తున్నారు. తమకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని.. వ్యాపారుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని నిమ్మ రైతులు కోరుతున్నారు. రెండేళ్లలో ఎప్పుడూ లేని విధంగా నిమ్మకాయల ధరలు పడిపోవడం పట్ల విస్మయాన్ని, ఆందోళనను రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ సమస్యల పరిష్కారం వహించిన రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులు విన్నవిస్తున్నారు. లేదంటే తమకు ఆత్మహత్యలే దిక్కవుతాయని కంట కన్నీరు పెట్టుకున్నంత పని చేస్తున్నారు. ప్రభుత్వం కనీసం మానవతా కోణంలోనైనా రైతుల అండగా నిలవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమం అని స్పష్టం చేస్తున్నారు.

# తండ్రిని కంప చెట్లలో నెట్టేసిన కొడుకు

రోజు రోజుకు మానవత్వం మంటగలుస్తోంది. ముఖ్యంగా ఈరోజుల్లో మానవ సంబంధాలు అన్ని ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయి. కన్న తల్లిదండ్రులను ఆస్తుల కోసం, అనారోగ్యంతో బాధపడుతున్న, వృద్ధులైన, తల్లిదండ్రులను ఇంట్లో నుంచి గెంటివేస్తున్న ఘటనలు మనం ఎన్నో చూస్తున్నాం. అలాంటి ఘటననే జడ్చర్ల మున్సిపాలిటీలో మంగళవారం చోటుచేసుకుంది. కుమారుడు తన మొఖం కనిపించకుండా గుడ్డలు కట్టుకొని బైక్ పై బతికున్న తన వృద్ధ తండ్రిని తీసుకువచ్చి జడ్చర్ల మున్సిపాలిటీలోని 100 పడకల ఆసుపత్రి వద్ద కంప పొదల్లోని గుంతలో నెట్టేసి వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోయిలకొండ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వడ్డే బాలయ్య అనే వృద్ధుడిని తన కన్న కుమారుడే తీసుకువచ్చి ఆసుపత్రి సమీపంలో ఉన్న మురికి కంప పొదల్లో విసిరేసి వెళ్ళాడు. దీంతో ఆర్రెడీ నేను వృద్ధుడు అచేతనంగా గుంతలోని కంప పొదల్లో రచయితనంగా పడి ఉన్నాడు. ఈ క్రమంలోనే అటుగా వెళుతున్న కొందరి కంట వృద్ధుడు పడడంతో వెళ్లి చూడగా వృద్ధుడు మూలుగుతూ ఉండడానికి గమనించి వారు కంప పొదల నుంచి వృద్ధుడిని బయటికి తీసుకువచ్చి వివరాలు అడగగా చెప్పడం లేదు. దీంతో సానికులు బుద్ధుడికి చేరదీసి ఆస్పత్రిలో చేర్పించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఈ ఘటనపై వృద్ధుడిని పడేసి వెళ్లిన కుమారుడి ఆచూకీ వివరాలు తెలుసుకునే పనిలో పడ్డారు. ప్రస్తుతం వృద్ధుడు జడ్చర్ల వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# "తెలంగాణలో పెట్టుబడుల సునామీ!"

ఇందుకోసం 40 ఎకరాల భూమి అవసరం కానుండగా 2 సంవత్సరాలలో 300 ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించబోతున్నట్లు సంస్థ తెలిపింది. ఫర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అత్యాధునిక ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్ అండ్ డీ సెంటర్ మరియు రేర్ షుగర్స్ తయారీ గ్రీన్‌ఫీల్డ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.2,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఎంవోయూ కుదుర్చుకుంది. ఫేజ్%-%1 కింద రూ.500 కోట్లు, ఫేజ్-2 కింద రూ.1,500 కోట్ల ఇన్వెస్ట్ కు ఒప్పందం చేసుకుంది. ఇందుకు 100 ఎకరాల భూమి ఆవశ్యకత ఉండనుండగా రాబోయే రెండేళ్లలో 800కి పైగా ప్రత్యక్ష ఉద్యోగాలు ఏర్పడనున్నాయని ప్రభుత్వం తెలిపింది.

ఇక కేజేఎస్ ఇండియా ఫుడ్, బేవరేజెస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్%-%2 విస్తరణ కోసం రూ. 650 కోట్ల ఇన్వెస్ట్ కు ముందుకు రాగా 1,551 ప్రత్యక్ష ఉద్యోగాలు రాబోతున్నాయి. 1000 ప్రత్యేక్ష ఉద్యోగాలు కల్పించేలా వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ లిమిటెడ్ రూ.1,100 కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ కుదుర్చుకుంది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ మల్టీ-ప్రొడక్ట్ ఎఫ్ఎంసీజీ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు రూ.1,500 కోట్లతో 1,000 ప్రత్యక్ష ఉద్యోగాలు, కైనెస్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ విస్తరణ కోసం రూ.1,000 కోట్లకు పైగా ఇన్వెస్ట్ చేయబోతున్నామని అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. జేసీకే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ డేటా సెంటర్ అండ్ అనుబంధ మౌలిక సదుపాయాలు కోసం 2 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేలా రూ.9,000 కోట్లు, ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు దశల్లో రూ.2,500 కోట్ల ఇన్వెస్ట్ మెంట్ ద్వారా 1,600పైన ప్రత్యక్ష ఉద్యోగాలు అవకాశాలు దక్కేలా ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. అక్విలోన్ నెక్సస్ లిమిటెడ్ క్లీన్ ఎనర్జీ ఆధారిత 50 మెగావాట్ల డేటా సెంటర్, ఏజీపీ గ్రూప్ 1జీ డబ్ల్యూ హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ఏర్పాటు కోసం పెట్టుబడి: రూ.6,750 కోట్లు, ఇన్‌ఫ్రాకీ డీసీ పార్క్స్ ఏఐ రెడీ 1జిడబ్ల్యూ డేటా పార్క్ అభివృద్ధి కోసం రూ.70,000 కోట్లు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్, ఏఐ ఆధారిత హైపర్ స్కేల్ డేటా సెంటర్ జీసీసీ ద్వారా 3,000 ఉపాధి అవకాశాలు కల్పించేలా అవగాహన ఒప్పందం కుదిరింది.

హెటెరో గ్రూప్ భారీ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్ యూనిట్ల కోసం రూ.1,800 కోట్లు పెట్టుబడి పెట్టి 9,000కు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకుంది. ఇక భారత్ బయోటెక్ అత్యాధునిక సిఆర్డీఎంఓ సౌకర్యం ఏర్పాటు కోసం రూ.1,000 కోట్లు, అరోబిందో ఫార్మా కాంప్లెక్స్ జనెరిక్స్, ఇంజెక్టబుల్స్, బయోసిమిలార్స్ విస్తరణ కోసం రూ.2,000 కోట్లు, గ్రాన్యూల్స్ ఇండియా పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సిడీఎంఓ యూనిట్లు కోసం రూ.1,200 కోట్లు, బయోలాజికల్ ఈ లిమిటెడ్ వ్యాక్సిన్, ఆర్ అండ్ డీ మరియు సిడీఎంఓ విస్తరణ కోసం రూ.4,000 కోట్లకు ఒప్పందం చేసుకున్నాయి.

# నీలాంటి కుక్కలను మస్తు మందిని చూసాను
## కవితకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఘాటు కౌంటర్

కవిత ఆరోపణలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఘాటుగా రియాక్ట్ అయ్యారు. నేను కవిత కబ్జాల చిట్టా విప్పితే దారుణంగా ఉంటుందని మండిపడ్డారు. అంతటితో ఆగకుండా నీ లాంటి కుక్కలను మస్తు మందిని చూశానని నీకు ఎవడు భయపడతాడు అంటూ ఓ రేంజ్ లో కౌంటర్ ఇచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు నీ అక్రమాలు, నీ మొగుడి అక్రమాలు బయటకు తీస్తే తట్టుకోలేరని ఇకనైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బంద్ చేసి ప్రజా సేవ చేయడం నేర్చుకో అన్నారు. బట్టల షాపులు, బంగారం షాపులు వదలని నీవు నన్ను కబ్జాతారుడని అంటావా అంటూ ఫైర్ అయ్యారు. మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసని నీ అత్తగారి ఊర్లో నీకు గెలవడం చేతకాలేదని దుయ్యబట్టారు. కేటీఆర్, హరీశ్ రావును జైలుకు పంపాలని రేవంత్ రెడ్డితో కలిసి కుట్ర చేస్తున్న సంగతి మాకు తెల్వదు అన్నుకున్నావా? గల్లీ నుంచి ఢిల్లీ వరకు నీ అక్రమాలు తీస్తే తల ఎక్కడ పెట్టుకుంటావు అని ప్రశ్నించారు. కేసీఆర్ దేవుడని ఆయన పేరును, పార్టీని సర్వనాశనం చేయాలని చూస్తోందన్నారు. వ్యక్తిగతంగా మాట్లాడాలంటే తట్టుకోలేవ్ అంటూ కౌంటర్ ఇచ్చారు.

పిట్ట పోరు పిట్ట పోరు పిల్లికి లాభం!: కవిత వ్యాఖ్యల సెగలు బీఆర్ఎస్?లో రాజకీయ వేడి రాజేస్తోంది. గత పదేళ్ల అధికారంలో ఉండగా గులాబీ పార్టీలో జరిగిన అవినీతి, అక్రమాలను బహిరంగంగా కామెంట్ చేస్తోంది. దాంతో ఈ పరిణామాలు ప్రత్యర్థులకు ఆయుధాలుగా మారుతుంటే కవిత వ్యాఖ్యలను కంట్రోల్ చేసే పరిస్థితి బీఆర్ఎస్ వైపు నుంచి లేకుండా పోయింది. ఈ క్రమంలో పలువురు కవిత వ్యాఖ్యలకు కౌంటర్లు ఇచ్చే ప్రయత్నం చేసినా తాజాగా మాధవరం కృష్ణారావు మాత్రం ఘాటు వ్యాఖ్యలతో రియాక్ట్ కావడం రాజకీయంగా చర్చకు దారి తీసింది. కవిత ఇంతలా బీఆర్ఎస్?ను లక్ష్యంగా చేసుకుంటుంటే అధికారంలో ఉండగా ఇవేవి చెప్పకుండా ఇప్పుడు నీ స్వార్థం కోసమే ఈ మాటలు మాట్లాడుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఫలితంగా పిట్ట పోరు పిట్టపోరు పిల్లికి లాభం అన్న చందంగా బీఆర్ఎస్ వర్సెస్ కవిత ఇష్యూ తయారైందని కవిత వ్యాఖ్యలతో ఆమెకు మైలేజ్ కంటే డ్యామేజే ఎక్కువ అనే చర్చ కూడా జరుగుతోంది. జాగృతి జనం బాట పేరుతో జిల్లాల బాట పట్టినప్పటికీ బడా నేతలంటూ ఇప్పటి వరకు ఎవరు కూడా కవిత వైపు వచ్చి చేరలేదు. ఆమెపై ఉన్న లిక్కర్ కేసు వంటి ఆరోపణలతో భవిష్యత్ లోనైనా వస్తారా అనే సందేహాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఇక ఒక్కొక్కరుగా కవితపై విమర్శల స్వరం పంచుతున్న క్రమంలో కవిత ఫ్యూచర్ ఏంటి అనేది చర్చనీయాంశంగా మారింది.

# అనంతపురం జిల్లాలో యువకుడి దారుణ హత్య

ఏదో విషయమై వారి మధ్య వాగ్వాదం మొదలైంది. ఘర్షణ తీవ్రం కావడంతో సాయి స్నేహితులు ఆగ్రహానికి గురయ్యారు. ఆవేశంతో సాయి పై దాడి చేసి గాయపరిచారు. తీవ్ర గాయాలపాలైన సాయి అక్కడికక్కడే మరణించాడు. అనంతరం సాయి మృతదేహాన్ని నిందితులైన అతని స్నేహితులు సమీపంలో ఓ కెనాల్ వద్దనునన్ బావిలో పడేశారు. అయితే హత్య జరిగిన సమయంలో సాయితో పాటు అతని ముగ్గురు స్నేహితులు స్వామి మాల ధరించి ఉండడం గమనార్హం. సాయి హత్యతో కాలనీలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబ సభ్యుల రోదనలతో వాతావరణం ఆవేదన భరితంగా మారింది. బంధుమిత్రులు, కాలనీవాసులు సాయి నివాసానికి చేరుకొని సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

?ఈ దారుణమైన ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. పకడ్బందీ విచారణ చేపట్టగా ఈ హత్య వెనుక ధను అనే వ్యక్తి పాత్ర ఉందని గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. సాయిని హత్య చేసిన తర్వాత మృతదేహాన్ని దాచిపెట్టిన తీరు చూస్తే, నిందితులు చాలా పకడ్బందీగా ఈ నేరాన్ని అమలు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. స్వామి మాలలు ధరించిన వ్యక్తులు ఇంతటి ఘాతుకానికి పాల్పడటంపై అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు హత్యకు గల అసలు కారణాలు ఏమై ఉంటాయి, ఈ నేరంలో ధనుతో పాటు ఇంకెవరి ప్రమేయం ఉంది అనే కోణాల్లో లోతుగా దర్యాప్తును చేపట్టారు. త్వరలోనే ఈ కేసులో పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# ఓడినా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రావడం లేదు..
## హరీశ్‌రావుకు ఆది శ్రీనివాస్ స్ట్రాంగ్ కౌంటర్

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా హరీశ్ రావు చేసిన ఆరోపణలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రపంచ స్థాయి గ్లోబల్ సమ్మిట్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. సమ్మిట్‌కు దేశవిదేశాల నుంచి 3 వేలకు పైగా ప్రతినిధులు వచ్చారని పేర్కొన్నారు. ఈ దెబ్బతో తెలంగాణ పేరు విశ్వవ్యాప్తమవుతుందని తెలిపారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ తొలి రోజునే సుమారు రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని అన్నారు. డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో ఉంటే చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని ఆయన ఫైర్ అయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ దుబాయ్ కేంద్రంగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వాట్సాప్ యూనివర్సిటీలను తెరిచిందని, తద్వారా ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయిస్తున్నారని ఆది శ్రీనివాస్ ఆరోపించారు.

# ఏపీపీ పరీక్షను తక్షణమే వాయిదా వేయాలి..
## మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

సర్పంచ్ ఎన్నికల రోజున నిర్వహించ తలపెట్టిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షను తక్షణమే వాయిదా వేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఇవాళ హైకోర్టు సీనియర్ న్యాయవాది శివశేఖర్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం మాజీ మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించింది. డిసెంబర్ 14న జరగాల్సిన ఏపీపీ పరీక్షను వాయిదా వేయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల భర్తీకి సంబంధించి డిసెంబర్ 14న రాత పరీక్ష నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ అయింది. అయితే, అదే రోజు రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరగనుందని పేర్కొన్నారు. ఆ పరీక్షకు దాదాపు 4 వేల మంది న్యాయవాదులు హాజరవుతారని తెలిపారు. పరీక్షా కేంద్రాలు హైదరాబాద్ లో, అభ్యర్థుల ఓట్లు వారి సొంత గ్రామాల్లో ఉన్నాయని పేర్కొన్నారు.

ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోజంతా పరీక్ష ఉండటంతో అభ్యర్థులు తమ గ్రామాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడం అసాధ్యమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ప్రతి పౌరుడికి ఉండాలన్నారు. పరీక్ష పేరుతో న్యాయవాదులను ఓటింగ్‌కు దూరం చేయడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి, డిసెంబర్ 14న జరగాల్సిన ఏపీపీ పరీక్షను మరో తేదీకి మార్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణ: భట్టి విక్రమార్క



తెలంగాణను ఆవిష్కరణల కేంద్రంగా మార్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్యూర్, క్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని విభజించి ప్రణాళికలు చేపట్టామని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీలో రెండవరోజు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం కోసం మూలధనం, ఉత్పాదకత పెంచడం అంశంపై జరిగిన చర్చలో భట్టి మాట్లాడారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ముందున్నామని ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్‌పై దృష్టి పెట్టామన్నారు.

ప్రతిపక్షాలు విమర్శలు మాని సహకరించాలి:

అంతకు ముందు ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని ఇందులో అంశాల వారీగా ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. కొందరు వ్యక్తులు, కొన్ని పార్టీలు మా విజన్ చూసి ఓర్వలేక పోతున్నారని దుయ్యబట్టారు. పెట్టుబడులు రావడం నిరంతర పక్రియ అన్నారు. వచ్చిన పెట్టుబడులు రియాలిటీకి తీసుకురావడం మా ముందున్న లక్ష్యం అని నిన్న రెండు లక్షల కోట్ల కు పైగా పెట్టుబడులపై ఎంఓయూ జరిగిందన్నారు. ఇవాళ మరో రెండు లక్షల కోట్ల పెట్టుబడుల ఎంఓయూ జరగబోతోందని ప్రతిపక్షాలు విమర్శలు మాని సహకరించాలన్నారు. విమర్శలే ప్రధాన ఎజెండాగా ప్రతిపక్షాలు ఉంటే ఏంలాభం ప్రశ్నించారు.

# జమ్మూ కశ్మీర్ యువతలో దేశభక్తి..
## టెరిటోరియల్ ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు పోటెత్తిన 30 మంది



జమ్ము కశ్మీర్ యువతలో దేశ సేవ పట్ల అపారమైన ఆసక్తి వ్యక్తమవుతోంది. ఇండియన్ ఆర్మీ కి చెందిన రోమియో ఫోర్స్ ఆధ్వర్యంలో పూంఛ్ జిల్లాలోని సురన్‌కోట్ పట్టణంలో నిర్వహిస్తున్న టెరిటోరియల్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు భారీ స్పందన లభించింది. ఈ నియామక ప్రక్రియలో కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ ప్రాంతాల నుంచి ఏకంగా 30,000 మందికి పైగా యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. టెరిటోరియల్ ఆర్మీలో భాగమై దేశ సేవలో పాలుపంచుకోవాలనే ఆకాంక్షతో యువత పెద్ద సంఖ్యలో తరలిరావడం విశేషం. ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తర్వాత చేపట్టిన ఈ నియామకాల ప్రక్రియ డిసెంబర్ 15వ తేదీ వరకు కొనసాగనుంది. పూంఛ్ జిల్లా సురన్‌కోట్ పట్టణం లో నిర్వహిస్తున్న ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా దేశ రక్షణలో భాగమయ్యేందుకు జమ్ము కశ్మీర్ యువతకు గొప్ప అవకాశం లభించింది.

# తెలంగాణకు తల్లి వంటిది సోనియమ్మ

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

## డీసీసీ ఆఫీస్ లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





**ఖమ్మం బ్యూరో, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వద్దేబోయిన నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్,కార్పొరేటర్ లకావత్ సైదులు, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, భానోత్ రాజు, బిక్షపతి రాథోడ్, రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చిన్నారావు, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, షేక్ అబ్బాస్ బేగ్, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ... 1946 డిసెంబర్ 9న ఇటలీలో జన్మించిన సోనియా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారని, రాజీవ్ మరణానంతరం ఆమె భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టారనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారని, 1998లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆమె, తన నాయకత్వ పటిమతో పార్టీకి కొత్త ఊపిరి పోశారన్నారు. ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండుసార్లు (2004, 2009) కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుందని ఒకానొక దశలో దేశంలోని 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆమె విదేశీ మూలాల అంశంపై శరద్ పవార్, పి.ఎ. సంగ్మా వంటి నేతల నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ, పార్టీ శ్రేణుల మద్దతుతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు అని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో ఇటాలియన్ యాసతో హిందీ మాట్లాడిన సోనియా, అనతికాలంలోనే భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన శక్తిగా ఎదిగారని, వయసు, ఆరోగ్య కారణాల దృష్ట్యా 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న సోనియా గాంధీ, ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతున్నట్టు తెలిపారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్‌కు మార్గనిర్దేశం చేస్తూ క్రియాశీలకంగా వ్యవహరి స్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు సోనియమ్మ కృషిని కొనియాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆమె పుట్టిన రోజును తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం శుభపరిణామం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, మూడుముంతల గంగరాజు యాదవ్, ముళ్ళపూడి సీతారాములు, భూక్యా సురేష్ నాయక్, కిషోర్, హరి నాయక్, పర్వత శ్రీనివాస్, సంగయ్య, లింగాల రవికుమార్, కిషన్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, విప్లవ కుమార్, బండి నాగేశ్వరరావు, పుల్లారావు, తూములూరి లక్ష్మీ నరసింహారావు, యశ్వంత్, యాసిన్, మహమూద్, ఏపూరి మల్లిఖార్జునరావు, గుమ్మా రోశయ్య, కావేటి నారాయణ, రమణ, ఫరీద్ ఖాద్రి, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ, నీలవేణి, దామా స్వరూప, చంద్రిక, సుగుణ రాకేష్, కిరణ్ కుమార్, నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# దాసాంజనేయ స్వామి సన్నిధిలో రాష్ట్ర బీజేపీ రాష్ట్ర నాయకులు



**ఖమ్మం బ్యూరో, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణా బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు ఆహ్వానం మేరకు 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన చెరువుబజార్ 41వ డివిజన్ ఏరియా నందు గల దాసాంజనేయ ఆలయం ను తెలంగాణా రాష్ట్ర బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్ తివారి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ గౌతమ్ రావు, రాష్ట్ర కార్యదర్శి మరియు బీజేపీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బద్దం మహిపాల్ రెడ్డి లు సుమారు 8 శాతాబ్దాల చరిత్ర గల ఈ ఆలయాన్ని స్థానిక బీజేపీ నాయకులతో కలిసి దర్శించుకుని ఆలయ ఆవరణలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి తీర్థ ప్రసాదాలు స్వకరించటం జరిగింది. అనంతరం ఆలయ అర్చకుల వారు నాయకులకు వేద ఆశీర్వచనం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ నాయకులు, ఖమ్మం అసెంబ్లీ లీగల్ సెల్ కన్వీనర్ తుమ్మ శివ, జిల్లా నాయకులు నున్న రవి, పొట్టిమూతి జనార్దన్, బండ్ల రిగాన్ ప్రతాప్ , మార్తి ప్రసాద్, ప్రదీప్, వెంకట్, శ్యామ్ మండల నాయకులు పాలేపు రాము , పొట్టిమూతి వాణి, బొడ్ల శ్రీను, తుమ్మ ఇందు, రామచందర్, రమేష్, రామకృష్ణ, రామ్మోహన్ మరియు స్థానికులు పాల్గొనటం జరిగింది.

# బార్ అసోసియేషన్ ల ను సందర్శించనున్న దుస్సా జనార్దన్



**ఖమ్మం లీగల్, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్ధన్10 తేదిన మధిర బార్ అసోసియేషన్ ను, 11 వ తేదిన ఖమ్మం బార్ అసోసియేషన్ ను సందర్శిస్తారని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ )జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరి రావు లు తెలిపారు.

# సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ పెన్షనర్లు



**ఖమ్మం టౌన్, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సమస్యల సుడిగుండంలో చిక్కి మనోవేదనతో పలువురు తనువు చాలిస్తున్నారని, పెన్షనర్లు తనువు చాలిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని ఎస్జీపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధానకార్యదర్శి రాయలరవికుమార్ విమర్శించారు.మంగళవారం నాడు స్థానిక కృషిభవన్ లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిల విడుదల కై పెన్షనర్ల జేఏసి పిలుపు మేరకు ఈనెల 24 న జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు చేయనున్నామని చెప్పారు. హెల్త్ కార్డులు లేక పెన్షనర్లు అవస్థలు పడుతున్నారని, హెల్త్ కార్డులు ఇస్తామని రెండుసంవత్సరాలుగా తాత్సారం చేయటం పెన్షనర్ల పట్ల ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని, ఇప్పటికైనా పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పరిశపుల్లయ్య, రవికుమార్ కోరారు. సమావేశం లో ఆర్ధిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఊడుగువెంకటేశ్వర్లు,జిల్లా బాధ్యులు ప్రసాదరావు, నాగప్రసాద్, కృష్ణా రావు, సుధాకర్,మధుకర్ రెడ్డి, వీరభద్ర రావు,మహ్మద్ హుస్సేన్, శ్రీనివాసరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బానోతు అనసూర్య బాయి కు ఎల్ హెచ్ పి ఎస్ పూర్తి మద్దతు

## రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్



**ఖమ్మం టౌన్, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** రఘునాథపాలెం మండలంలోని ఈర్ల పూడి గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బానోతు అన సూర్య బాయి కు ఎల్ హెచ్ పి ఎస్ (లంబాడి హక్కుల పోరాట సమితి) సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటన లో తెలిపారు. ఈర్లపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ గా మదన్ లాల్ గ్రామ అభివృద్ధికి పాటుపడిన విషయం అందరికీ తెలిసిందేనని , ఆ కుటుంబం నుంచి మరోసారి గ్రామ అభివృద్ధికి కృషి చేసేందుకు అన్న సూర్య బాయి సర్పంచ్ అభ్యర్థిగా పోటి చేస్తున్నారని, ఈర్లపూడి పంచాయితీ అభివృద్ధికి గాను ఆమెకు ఎల్ హెచ్ పి ఎస్ తన మద్దతును ప్రకటించినందని , గ్రామ ప్రజలు కూడా నాకు మద్దతు ఇవ్వాలని కోరారు. సర్పంచ్ గా , వైరా ఎమ్మెల్యేగా మదన్ లాల్ చేసిన సేవలు , అభివృద్ధి కోసం పాటుపడిన తీరు తెన్నులు ఇప్పటికీ %ఎజ%మర్చిపోలేని విధంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయాయని పేర్కొన్నారు. మదన్ లాల్ యావత్తు కుటుంబం రాజకీయ నేపథ్యం గలదని , మాట ఇస్తే మడమ తప్పని మనస్తత్వం వాళ్ళదని , కాబట్టి ఇళ్లపూడి గ్రామ ప్రజలు బాగా ఆలోచించి , వీర్లపూడి గ్రామా పంచాయితీ అభివృద్ధికి పాటుపడే అన సూర్య బా యి కు మద్దతు పలికి , గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మదన్ లాల్ తరహా లోనే అన సూర్య బాయి కూడా తనదైన శైలిలో అభివృద్ధి బాటలు ఏర్పరుస్తూ ముందు సాగుతారని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ప్రకటిస్తూ త్వరలో జరగబోయే పంచాయతీ పోలింగ్ లో అన సూర్య కు అనుకూలంగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈర్లపూడి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పంచాయితీ ఎన్నికల బరిలో బరిలో నిలుచున్న బానోతు అన సూర్య బాయి గుర్తు ఉంగరం పై ఓటు ముద్ర వేసి , సర్పంచ్ గా అన సూర్య కు ఆమోదం పలకాలని బద్రు నాయక్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# నేడే బాలోత్సవం

**వనం నాగయ్య, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం నగర బాలోత్సవం రేపు అనగా డిసెంబర్ 10 వ తేదీ ఉదయం 10 గంటలకు మంచికంటి హాల్ లో ప్రారంభం అవుతుందని బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారుడిసెంబర్ 10,11,12 తేదీలలో జరిగే బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా 10 వ మొదటి రోజు బుధవారం జరగే పోటీల వివరాలు

ఉదయం

1. ఉపన్యాస పోటీ
2. వ్యాసరచన
3. శాస్త్రీయ నృత్యం

మధ్యాహ్నం

1. డ్రాయింగ్
2. పాటల పోటీ

11వ తేదీ గురువారం

ఉదయం

1. బెస్ట్ ఫ్రం వేస్ట్
2. కథలు చెప్పటం
3. జానపద నృత్యం

మధ్యాహ్నం

1. స్పెల్ బీ
2. ఫాన్సీ డ్రెస్

12 వ తేదీ శుక్రవారం

మధ్యాహ్న 2 గంటలకు

బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది.

ముఖ్య అతిధిగా చైతన్య జ్యోతి,

జిల్లా విద్యాశాఖాధికారి

గౌరవ అతిథిగా

వేల్పుల విజేత

జిల్లా సంక్షేమ అధికారి,

కానూరి హిమబిందు

టీపీ ఎస్కే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# పాలేరులో ప్రజాస్వామ్యానికి పాతర..

## నామినేషన్ వేసిన పాపానికి చెప్పుతో దాడి చేస్తారా ?

## కన్నీటి పర్యంతమైన బాధితురాలు



**ఖమ్మం బ్యూరో, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణలో ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో మాత్రం గూండాగిరీని ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం నాడు మినర్వా గ్రాండ్ హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో జరుగుతున్న అరాచకాలను, అధికార పార్టీ దౌర్జన్యాలను ఎండగట్టారు. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలో బిజెపి తరపున సర్పంచ్ గా నామినేషన్ వేసిన ఒక మహిళా అభ్యర్థి తమ్మెర రజిని రెడ్డి పట్ల కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు అత్యంత హేయమని, సభ్యసమాజం తలదించుకునేలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, పరిపాలన గాలికి వదిలేసి, ప్రతిపక్షాలను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని గౌతమ్ రావు మండిపడ్డారు. ప్తాతర్లపాడు గ్రామంలో బిజెపి బలపరిచిన మహిళా సర్పంచ్ అభ్యర్థిని నామినేషన్ ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ గుండాలు బెదిరింపులకు గురిచేశారని తెలిపారు. నామినేషన్ విత్ డ్రా చేసుకోకపోతే ఊర్లో ఇల్లు ఉండదని, భూములు లాక్కుంటామని బెదిరించడమే కాకుండా, సదరు మహిళ అని కూడా చూడకుండా 'చెప్పుతో కొడతాం' అంటూ బూతులు తిట్టడం కాంగ్రెస్ సంస్కృతికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఆమె భర్తపై భౌతిక దాడికి పాల్పడినా, పోలీసులు బాధితులకు అండగా నిలబడాల్సింది పోయి, అధికార పార్టీకి తొత్తులుగా మారి బాధితులనే స్టేషన్ నుండి వెళ్ళగొట్టడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇచ్చే రాహుల్ గాంధీ, తెలంగాణలో తన పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలను ఎందుకు ప్రశ్నించడం లేదని గౌతమ్ రావు నిలదీశారు. దేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో మాత్రం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతూ, కమిషన్ల కక్కుర్తితో పాలన సాగిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, ఉద్యోగులకు జీతాలు, వృద్ధులకు పెన్షన్లు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేవలం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారని, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో బాధితురాలు తమ్మెర రజిని రెడ్డి మాట్లాడుతూ తన గోడును వెళ్లబోసుకున్నారు. తాను నామినేషన్ వేసిన దగ్గర నుంచి విత్ డ్రా చేసుకోవాలని వేధిస్తున్నారని, చివరి రోజున ఆఫీసు బయట కూర్చున్న తనను, కాంగ్రెస్ కార్యకర్తలు అసభ్య పదజాలంతో దూషించి, తన భర్తను కర్రలతో కొట్టారని కన్నీటి పర్యంతమయ్యారు. తనకు జరిగిన అన్యాయంపై ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. చివరగా గౌతమ్ రావు మాట్లాడుతూ.. బిజెపి కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని, కేంద్రం ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోందని, తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ నాయకులను, మంత్రులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి , దేవకీ వాసుదేవరావు, తాండ్ర వినోద్ రావు, కె శ్రీధర్ రెడ్డి, నున్నా రవి కుమార్,తొండెపు సైదేశ్వర రావు , నెల్లూరి బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై అధికారం మాదే..

## అడ్డుకునే దమ్ము ఎవరికీ లేదు

## బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ.





**ఖమ్మం బ్యూరో, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది నూటికి నూరు శాతం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని, ఈ చారిత్రక మార్పును ఎవరూ అడ్డుకోలేరని బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ తివారీ అన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం మినర్వా గ్రాండ్ లో బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని, బూత్ స్థాయి నుండే పార్టీకి ఒక పటిష్టమైన సైన్యాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న కుటుంబ పాలన, అవినీతి రాజకీయాలపై దృష్టి పెట్టాలని అన్నారు.గత పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుందని, ఆ అవినీతి సొమ్ముతోనే ఆ కుటుంబం బతికిందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే నడుస్తూ అవినీతికి కొత్త నిర్వచనం చెబుతోందని చెప్పారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని, ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, నాగాలాండ్, మిజోరాం నుండి మొదలుకొని గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వరకు కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోయిందని గుర్తుచేశారు. కేవలం మూడు రాష్ట్రాల్లో తప్ప దేశంలో ఎక్కడా వారికి ఉనికి లేదని, తెలంగాణలో కూడా ఆ పార్టీకి అదే గతి పడుతుందని జోస్యం చెప్పారు. ఆ రెండు పార్టీలు కేవలం తమ కుటుంబాల ఆస్తులను పెంచుకోవడానికే పనిచేస్తాయని, కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం దేశం కోసం, ధర్మం కోసం పనిచేసే కార్యకర్తల పార్టీ అని, మనది క్యాడర్ బేస్డ్ పార్టీ అని వ్యత్యాసాన్ని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో అధికార పార్టీ మంత్రుల అహంకారం తారస్థాయికి చేరిందని నెల్లూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో భూకబ్జాలు, సెటిల్మెంట్లు, గుండాయిజం విచ్చలవిడిగా పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. ముఖ్యంగా ఒక మహిళ పట్ల, మన ఆడబిడ్డ పట్ల ఒక మంత్రి వ్యవహరించిన తీరు అత్యంత హేయమని, ఇటువంటి చర్యలను బిజెపి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మౌనంగా ఉండవద్దని, బాధితులకు అండగా నిలవాలని కార్యకర్తలకు సూచించారు. "ప్రభుత్వం ఉంటే పథకాలు.. లేదంటే ఉద్యమాలు" అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. రోడ్డు బాలేకపోనా, మౌలిక వసతులు లేకపోయినా, మరే సమస్య వచ్చినా స్థానిక నాయకత్వం తక్షణమే స్పందించాలని ఆదేశించారు. ప్రతి నెలా చివరి వారంలో ప్రజా సమస్యలపై ఏదో ఒక ఆందోళన కార్యక్రమం, ధర్నా నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఇక పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి "సశక్త మండల్" అనే లక్ష్యంతో ఐదు సూత్రాలను అమలు చేయాలని ఆయన సూచించారు. మొదటిది మండలంలో పార్టీ నిర్మాణాన్ని వంద శాతం పూర్తి చేయడం, రెండవది కార్యకర్తలకు పనుల విభజన చేసి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం, మూడవది మండల స్థాయిలో పార్టీకి ఒక కార్యాలయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం, నాలుగవది ఎన్నికల విజయానికి బూత్ ల వారీగా వ్యూహాన్ని రచించడం, ఐదవది ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేయడం. ఈ ఐదు అంశాలపై దృష్టి సారిస్తే పార్టీని అజేయ శక్తిగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ గౌతమ్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించాలంటే "బూత్ జీతో – ఎలక్షన్ జీతో" (బూత్ గెలుపు – ఎన్నికల గెలుపు) అనే సూత్రాన్ని పాటించాలని నొక్కి చెప్పారు. దీనికోసం బూత్ లను ఓట్ల శాతం ఆధారంగా, కమిటీల ఆధారంగా ఏ, బి, సి, డి గ్రేడ్ లుగా విభజించుకోవాలని సూచించారు. గత మూడు ఎన్నికల్లో మనం వరుసగా గెలిచిన బూత్ లను 'ఏ' గ్రేడ్ గా, ఒక్కసారి కూడా గెలవని బూత్ లను 'డి' గ్రేడ్ గా గుర్తించి, బలహీనంగా ఉన్న చోట ఎక్కువ దృష్టి సారించాలన్నారు. కొత్త ఓటర్లను చేర్పించడం, ఇతర పార్టీల నుండి వచ్చే వారిని కలుపుకుపోవడం, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని కమిటీలు వేయడం చాలా ముఖ్యమని తెలిపారు.

ఐకమత్యమే మహాబలం – బాధ్యత మనందరిది

చివరగా, కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ ఆయన ఉద్వేగభరితంగా మాట్లాడారు. మనలో మనం గొడవలు పడకుండా, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోకుండా, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని హితవు పలికారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలవడమే లక్ష్యంగా, ఖమ్మం జిల్లాలో బిజెపి జెండాను రెపరెపలాడించే దిశగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి , దేవకీ వాసుదేవరావు, సన్నీ ఉదయ ప్రతాప్, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,దొంగల సత్యనారాయణ, నెల్లూరి బెనర్జీ,తాంద్ర వినోద్ రావు, కె శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, నున్నా రవి కుమార్, వీరెల్లి రాజేష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# బానిసత్వపు ఆనవాళ్లు చెరిపేస్తున్నాం

## మేధావుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత చంద్రశేఖర్ తివారి



**ఖమ్మం బ్యూరో, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** భారతదేశం నేడు ఒక పరివర్తన దశలో ఉందని, బానిసత్వపు మానసిక స్థితి నుండి బయటపడి స్వాభిమాన భారత్ వైపు అడుగులు వేస్తోందనిభారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంద్రశేఖర్ తివారి అన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం నాడు ఖమ్మం నగరంలోని మినర్వా గ్రాండ్ హోటల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో జరిగిన మేధావుల సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ తివారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మన వ్యవస్థల్లో, మన పేర్లలో బానిసత్వపు ఛాయలు మిగిలే ఉన్నాయని, వాటిని చెరిపివేసే బాధ్యతను మోదీ ప్రభుత్వం భుజాన వేసుకుందని తెలిపారు. దానికి నిదర్శనంగానే దేశ ప్రధాని నివాసం ఉండే '7 రేస్ కోర్స్ రోడ్' పేరును ప్రజా సంక్షేమానికి అద్దం పట్టేలా 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చామని గుర్తుచేశారు. అలాగే రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్‌ను 'అమృత్ ఉద్యాన్'గా మార్చడం, బానిసత్వానికి గుర్తుగా ఉన్న రాజ్‌పథ్‌ను మన బాధ్యతను గుర్తుచేసే 'కర్తవ్య పథ్'గా తీర్చిదిద్దడం కేవలం పేర్ల మార్పు కాదని, అది జాతి ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఆయన స్పష్టం చేశారు. నేవీ జెండాలో మార్పులు చేయడం, జార్జ్ విగ్రహం ఉన్న చోట నేతాజీ విగ్రహాన్ని ప్రతిష్టించడం వంటివి నవభారత నిర్మాణానికి పునాదులని పేర్కొన్నారు. పాలనాపరమైన సంస్కరణల



గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచంలోనే అత్యధిక సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్న దేశం మనదేనని గర్వంగా చెప్పారు. గతంలో ఢిల్లీ నుండి రూపాయి పంపిస్తే పేదవాడికి చేరేసరికి పది పైసలు కూడా మిగిలేవి కావని, కానీ నేడు డీబీటీ విధానం ద్వారా లబ్ధిదారుడి ఖాతాలో నేరుగా వందకు వంద శాతం డబ్బులు జమ అవుతున్నాయని వివరించారు. ఈ పారదర్శకత వల్ల మధ్యవర్తుల వ్యవస్థ పూర్తిగా రద్దయిందని, సిఫార్సుల ప్రమేయం లేకుండానే పేదలకు న్యాయం జరుగుతోందని తెలిపారు. అలాగే ఆకాంక్షిత జిల్లాల పేరుతో దేశంలోని వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. దేశ భద్రత విషయంలో రాజీలేని ధోరణిని అవలంబిస్తున్నామని, ఒకప్పుడు నిత్యం బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన దేశం నేడు సురక్షితంగా ఉందని, ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ రూపురేఖలు మారాయని, 2026 నాటికి దేశం నక్సలిజం రహితంగా మారుతుందని కేంద్రం స్పష్టమైన ప్రకటన చేసిందని గుర్తుచేశారు. దేశంలో తరచూ వచ్చే ఎన్నికల వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని, ప్రజాధనం వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికలకే లక్షా 35 వేల కోట్లు ఖర్చయ్యాయని, అందుకే దేశానికి 'వన్ నేషన్ – వన్ ఎలక్షన్' అత్యవసరమని, దీనివల్ల మిగిలే నిధులు పేదల సంక్షేమానికి ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డ ఆయన, కాంగ్రెస్ అంటేనే అవినీతి అని, ఆ పార్టీ పాలనలో కుంభకోణాలు తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. తెలంగాణలో కూడా కుటుంబ పాలన, అవినీతి రాజ్యమేలుతున్నాయని, ప్రజలు వీటన్నింటిని గమనిస్తున్నారని అన్నారు. చివరగా 2047 నాటికి భారత్‌ను వికసిత దేశంగా మార్చడానికి ప్రతి పౌరుడు పంచ్ ప్రాణ్ (ఐదు ప్రతిజ్ఞలు) తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనల నుండి పర్యావరణ రక్షణ వరకు ప్రతి చిన్న బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడమే నిజమైన దేశభక్తి అని చంద్రశేఖర్ తివారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ గౌతమ్ రావు, జిల్లా ఇంచార్జ్ బద్దం మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, సన్నీ ఉదయ ప్రతాప్, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్,దొంగల సత్యనారాయణ, నెల్లూరి బెనర్జీ,తాంద్ర వినోద్ రావు, కె శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, నున్నా రవి కుమార్, తాంద్ర రాంప్రసాద్ గురుస్వామి, గుత్తా సత్యనారాయణ, వీరవల్లి రాజేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# డియర్ కామ్రేడ్...అక్రమంగా సంపాదిస్తే... ఆస్తి జప్తు చేయండి

## బాండ్ పేపర్ రాసిచ్చిన సర్పంచ్ అభ్యర్థి



**ఖమం టౌన్, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** రఘునాథపాలెం మండలంలోని పువ్వాడ నగర్ గ్రామపంచాయతీ కి చెందిన కూచిపూడి నరేష్ సీపీఎం బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు.ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇప్పుడు తనకు ఉన్న ఆస్తి కన్నా ఒక్క రూపాయి అక్రమంగా సంపాదించినా,ఆ ఆస్తిని గ్రామపంచాయతీ అధికారులు,గ్రామ ప్రజలు స్వాధీనం చేసుకొని ప్రజలకు పంచొచ్చని బాండ్ పేపర్ రాసి ప్రజలకు పంచుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నాడు... నరేష్ వినూత్న రీతిలో ప్రచారాన్ని చూసి పువ్వాడ అజయ్ నగర్ కాలనీవాసులు ముచ్చట పడుతున్నారు.నీతికి,నిజాయితీకి పట్టం కట్టండని కోరుతూ నరేష్ ఓట్లు అడుగుతున్న తీరు పలువురిని ఆకట్టుకుంది.

# 'ప్రభుత్వ పథకాలు మీ అయ్య జాగీరు కాదు!'

## ముజ్జుగూడెంలో కాంగ్రెస్ అక్రమాలపై ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ ఫైర్



**ఖమ్మం బ్యూరో, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్ నేడు నెలకొండపల్లి మండలం, ముజ్జుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి తో పాల్గొన్నారు. తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తుల పైన కాకుండా, పార్టీలకు అతీతంగా జరుగుతాయి. కానీ, ప్రస్తుతం జరుగుతున్న ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేలు, మంత్రులు, పోలీసుల జోక్యం లేకుండా లేదు. గ్రామంలో వీరు ఇన్వాల్వ్ అయి కనీసం వార్డు మెంబర్లను కూడా బెదిరించే పరిస్థితికి తీసుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేసేవారి మీద రకరకాల ఇబ్బందులు పెట్టి వేధిస్తున్నారు." "ఇలాంటి కోణంలోనే ఇక్కడ (ముజ్జుగూడెంలో) జరగనటువంటి ఒక కుట్రకు తెర లేపారు. 'ఎవరో మా ఇళ్ల మీదకు వచ్చి రాళ్లు వేశారు, ఏదో చేశారు' అని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి నిందలు వేసి, మన మండల పార్టీ అధ్యక్షులను అరెస్ట్ చేసే పరిస్థితికి తీసుకొచ్చారు. కానీ, అసలు ఆ విషయం జరగలేదు అని పోలీస్ వారు కూడా తేల్చి చెప్పారు." "ప్రభుత్వ పథకాలు మీ అయ్య జాగీరు కాదు, గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ప్రభుత్వం ప్రతి అర్హులకు లాటరీ పద్ధతిలో పథకాలను ఇచ్చి, ప్రతి పార్టీ వారికి అందించింది. కానీ ఇప్పుడు, వారు కాంగ్రెస్ పార్టీలో తిరిగే వారికి తప్ప ఎవరికీ రాకూడదు అనే అలవాటు తీసుకొచ్చారు." "ముగ్గురం మంత్రులం ఉన్నాం, 'వార్ వన్ సైడ్' లాగ, వన్ సైడ్ ఓటింగ్ జరిగి మేమే గెలుచుకుంటాం అని మంత్రులు అనుకుంటున్నారు. నిజానికి, ఈ రెండు సంవత్సరాల్లో వన్ సైడ్ అయ్యారు, అదే మా వైపు." "ఇలాంటి అప్రజాస్వామిక పరిస్థితిలో గ్రామ ప్రజలు ప్రశాంతంగా ఉండాలి. ఇక్కడ జరిగిన ప్రతి అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ ద్వారా మాత్రమే జరిగింది. "కాంగ్రెస్ వారు ఈ గ్రామానికి ఏం చేసారు అని చెప్పి ఓట్లు అడగండి, మేము చెప్తాం మేము ఏమి అభివృద్ధి చేశాం అనేది." ఈ కార్యక్రమంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నాం బ్రహ్మయ్య, సిపిఎం నాయకులు బండి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల కేటాయింపులో లోపించిన పారదర్శకత

## కొందరికి మూడు డ్యూటీలు, మరికొందరికి అసలు డ్యూటీలే వేయని వైనం

## పోలింగ్ తర్వాత రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి-టియస్ యుటియఫ్

**ఖమ్మం బ్యూరో, 09 డిసెంబర్ (కెరటం న్యూస్):** పంచాయతీ ఎన్నికల డ్యూటీల కేటాయింపులో చిత్ర,విచిత్రాలు చోటుచేసుకున్నాయి. ఇష్టారాజ్యంగా అధికారులు డ్యూటీలు వేశారు. కొందరికి రెండు, మూడు విడతల డ్యూటీలు వేయగా, మరికొందరికి అసలు విధులే కేటాయించలేదు. ఇలా ఇష్టారీతిన డ్యూటీలు కేటాయించడంపై టీచర్లు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఇవేం డ్యూటీలంటూ ప్రశ్నిస్తున్నారు. కొందరికి మూడు విడతల్లో డ్యూటీలేసి, కొందరికి ఎలా మినహాయింపు ఇస్తారని టియస్ యుటియఫ్ జిల్లా కమిటీ ప్రశ్నిస్తున్నది. మూడు డ్యూటీలు పడ్డవారికి ఒక విడత డ్యూటీని తప్పించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. కొన్ని చోట్ల సీనియర్లను ఓపిఓలుగా నియమించి అత్యంత జూనియర్లను ప్రిసైడింగ్ అధికారులుగా నియమించడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దీంతో సీనియర్ టీచర్లు జూనియర్ల కింద పనిచేయాల్సి వస్తుంది. ఇదేం విధానమని ప్రశ్నిస్తున్నారు. కొందరికి మూడు విడతల్లో డ్యూటీలు వేయడం, మరికొందరికి డ్యూటీలే వేయకపోవడంపై ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అయితే అధికారులు మాత్రం ర్యాండమైజేషన్ పద్ధతిలో డ్యూటీలు వేశామంటున్నారు. మూడు డ్యూటీలు పడ్డవారికి ఒక డ్యూటీ రద్దు చేసి అసలు డ్యూటీ పడని వారికి , ఒక్క డ్యూటీ పడ్డవారికి కేటాయించాలని టియస్ యుటియఫ్ జిల్లా కమిటీ కోరుతున్నది. ఎన్నికలు పూర్తిచేసుకుని సుదూర ప్రాంతాల నుండి అర్ధరాత్రి తర్వాత స్వస్థలాలకు చేరుకునే అవకాశం ఉన్నందున పోలింగ్ మరుసటి రోజు ఆన్ డ్యూటి సౌకర్యం కల్పించాలని టియస్ యుటియఫ్ డిమాండ్ చేస్తుంది. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో టియస్ యుటియఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు తదితరులున్నారు.